ఈవీఎం యంత్రాలను సరిచూసుకుంటున్న ఉద్యోగులు.



ఎన్నికల సామగ్రిని తీసుకెళుతున్న పోలింగ్ సిబ్బంది



ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో సందడి చేస్తున్న యువ ఐపీఎస్‌లు



ములకలచెరువులో ఎన్నికలకు సిద్ధంగా ఉన్న పోలింగ్ కేంద్రం




రారండోయ్.. ఓటేద్దాం



ప్రజాస్వామ్య సైనికులకు జిల్లా కలెక్టర్ అన్నమయ్య కానుక



హోప్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో ఏర్పాటు చేసిన యూత్ మేనేజ్డ్ పోలింగ్ స్టేషన్



పోలింగ్ కేంద్రాలను తెలిపే మ్యాపు



ఎన్నికల సామగ్రితో బస్సుల వద్దకు ఉద్యోగులు

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- 1,560 మంది సిబ్బందితో ఎన్నికల నిర్వహణ
- 38 సెక్టార్లు...260 పోలింగ్ స్టేషన్లు
- ఈవీఎంలను పంపిణీ చేసిన అధికారులు
- నియోజకవర్గ ఓటర్లు 2,66,590
- ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 164–మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బందికి రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఈవీఎం, ఎన్నికలసామగ్రిని పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఒకో పోలింగ్ స్టేషన్‌కు 6 మంది సిబ్బంది చొప్పున 1,560 మంది ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. నియోజకవర్గం మొత్తాన్ని 38 సెక్టార్లుగా విభజించి, ఎన్నికల విధి నిర్వహణకు సంబంధించి 312 మంది పీఓలు, 312 మంది ఏపీఓలు, 1,248 మంది ఓపీఓలు, సెక్టార్ అధికారులు 38, రూట్ అధికారులు 38, మైక్రో అబ్జర్వర్‌లు 54 మంది, వీడియోగ్రాఫర్స్‌ను 19 మందిని నియమించినట్లు ఆర్వో హరిప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 46 సమస్యాత్మక ప్రాంతాలు ఉండగా, 161 కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటుచేశామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా పోలింగ్ సామగ్రిని తరలించేందుకు 44 బస్సులను ఏర్పాటుచేశామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,66,590 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 1,36,078, పురుషులు 1,30,641 మంది ఉండగా, 51మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది.



ఈవీఎం పంపిణీని పరిశీలిస్తున్న ఆర్వో హరిప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

మూడు మోడల్ పోలింగ్ కేంద్రాలు :

మదనపల్లె నియోజకవర్గంలో మూడు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మదనపల్లె మండంలోని కోళ్లబైలులోని 5ఏ పోలింగ్ కేంద్రం, పట్టణంలోని ఎంఎల్ఎల్ ఆస్పత్రి సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో మోడల్, హోప్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్‌లో యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. టెంట్లు, కుర్చీలు సమకూర్చి పోలింగ్ కేంద్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగులు వేయడంతో పాటు గదుల్లో టైల్స్ వేశారు. స్వాగతతోరణాలు కట్టారు. రెడ్, గ్రీన్ కార్పెట్లు వేశారు. చిన్నపిల్లలతో వచ్చే మహిళల కోసం ప్రత్యేకంగా ఫీడింగ్ గదులు ఏర్పాటుచేశారు. మహిళలు ఓటుహక్కు వినియోగించే సమయంలో అంగన్‌వాడీ ఆయాలు పిల్లల్ని ఆడిపించేలా చర్యలు చేపట్టారు. పిల్లల కోసం స్నాక్స్, బిస్కెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు.

అన్నమయ్య కానుక..

ప్రజాస్వామ్య సైనికులకు కృతజ్ఞతలతో జిల్లా ఎన్నికల అధికారి, అన్నమయ్యజిల్లా పేరుతో అందించిన అన్నమయ్య కానుక ఎన్నికల సామగ్రిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోలింగ్ కేంద్రంలో ఇబ్బందులు పడకుండా, అన్నమయ్యకానుక కిట్‌లో బిస్కెట్‌పాకెట్లు, దోమల అగరబత్తీలు, టూత్‌బ్రష్‌లు, టంగ్‌క్లీనర్స్, పెన్నులు తదితర సామగ్రిని అందించారు.

వందశాతం పోలింగ్ లక్ష్యం :

నియోజకవర్గంలోని 260 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాం. వందశాతం పోలింగ్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఓటువేయాలని కోరుతున్నాం. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీకి 315 బ్యాలెట్ యూనిట్(ఈవీఎం)లు, కంట్రోల్‌యూనిట్‌లు 315, వీ.వి.ప్యాట్లు 341, పార్లమెంటుకు ఈవీఎంలు 630, కంట్రోల్‌యూనిట్‌లు 315, వీవీప్యాట్లు 340 వినియోగించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్వో హరిప్రసాద్ కోరారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

పెద్దతిప్పసముద్రం : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో మొత్తం 43 పోలింగ్ కేంద్రాలు ఉండగా 41,466 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 20,557 మంది ఉండగా మహిళా ఓటర్లు 20,908 మంది ఇతరులు ఒకరు ఉన్నారు. అయితే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం తాగునీరు, వికలాంగ ఓటర్ల సౌకర్యార్థం వీల్ చైర్లు, నీడ కోసం శామియానాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ములకలచెరువులో..

ములకలచెరువు : మొలకలచెరువు మండలంలో సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 38 పోలింగ్ బూత్‌లలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



పెద్దతిప్పసముద్రంలో..



పోలింగ్ సామగ్రి సరిచూసుకుంటున్న సిబ్బంది



ఈవీఎంలతో సిద్ధంగా ఉన్న సిబ్బంది



పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న అధికారులు

ఓటెత్తుదాం...

- పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు
- ఓట్ల పండగకు ఏర్పాట్లు పూర్తి

కురబలకోట: ఇన్నాళ్లు మండుటెండలో నాయకులు ప్రచారం సాగించారు. ఓట్ల పండగలో భాగంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం జరగనుంది. ఇందుకు తంబళ్లపల్లె నియోజక వర్గంలో జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఆదివారం ఉదయం నుండి ఈవీఎంలతో పాటు ఎన్నికల సామగ్రి పంపిణీ చేసినట్లు నియోజక వర్గ ఎన్నికల అధికారి ఎస్. రాఘవేంద్ర తెలిపారు. 36 కౌంటర్ల ద్వారా 236 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని, ఈవీఎంలను తరలించినట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. ఓటర్లకు తగు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. వివిధ శాఖలకు చెందిన రెండు వేల మంది అధికారులు, సిబ్బంది పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 224802 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో పురుషులు 110627 మంది, 114163 మహిళలు, ఇతరులు 12 మంది ఉన్నారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ ప్రసాద రెడ్డి తెలిపారు.



అంగళ్లులోని మిట్స్ కళాశాల నుంచి ఈవీఎంలను తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి

మదనపల్లె సిటీ: స్థానిక కురవంకలోని శంకరబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిశంకరాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదిశంకరాచార్యులు, రామానుజాచార్యులు చిత్రపటాలు పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో శంకరబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కోదండ రామయ్య, గౌరవ అధ్యక్షులు ప్రసాదరావు, ప్రకాష్, అమరనాథ్, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



తల్లీ, బిడ్డతో 108 సిబ్బంది

పెద్దతిప్పసముద్రం: పురిటి నొప్పులతో బాధ పడుతున్న ఓ గర్భిణి మహిళకు 108 సిబ్బంది ఆదివారం సుఖ ప్రసవం చేశారు. రంగసముద్రంకు చెందిన లోకేష్ భార్య లక్ష్మికి పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. హుటాహుటిన 108 పైలెట్ మదన్‌మోహన్, ఈఎంటీ అనిల్ ఘటనా స్థలానికి చేరుకుని గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికం కావడంతో సిబ్బంది వాహనంలోనే సుఖ ప్రసవం చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండటంతో ఇద్దరినీ బి.కొత్తకోట సీహెచ్‌సీకి తరలించామని 108 సిబ్బంది పేర్కొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు

- 2000 మంది సిబ్బందితో ఎన్నికల నిర్వహణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా
- పోలింగ్ కేంద్రంలోకి ఫోన్లు అనుమతించేది లేదు
- జిల్లా ఎస్పీ కృష్ణారావు వెల్లడి



ఎన్నికల విధులపై పోలీస్, కేంద్రసాయుధ బలగాలకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణారావు

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. మదనపల్లె జెడ్పీహైస్కూల్‌లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో కేంద్రసాయుధబలగాలు, పోలీస్‌సిబ్బంది, హోంగార్డులు, తమిళనాడు, కర్నాటక బలగాలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీసులు ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు 30 యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్‌లోని 67 సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత పటిష్టమైన భద్రతతో పాటుగా ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100, 200 మీటర్ల దూరంలో ప్రజలు ఎవరూ గుమికూడరాదని సూచించారు. సిబ్బంది ఉదయం పోలింగ్ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా సమస్య తలెత్తితే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్‌రూమ్‌కు చేర్చేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రూట్‌మొబైల్ ఇన్‌చార్జ్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు క్యూలైన్ పాటిస్తూ ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. క్యూలైన్‌ల నిర్వహణకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లను వినియోగించుకోవాలని, వీరిని సులభంగా గుర్తు పట్టేందుకు వైట్ టీషర్టులు ప్రత్యేకంగా అందిస్తున్నామన్నారు. అలాగే పోలింగ్‌కేంద్రాల్లోకి రాజకీయపార్టీల ఏజెంట్లు, వారి సహాయకులు మొబైల్ ఫోన్లను తీసుకెళ్లేందుకు వీలులేదన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా, ఘర్షణ వాతావరణం ఏర్పడినా నిమిషాల వ్యవధిలో అక్కడకు పోలీసు బలగాలు చేరుకునేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే సీ-విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి ఫిర్యాదుచేయడంతో పాటు 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్‌లో ఎన్నికల నిర్వహణకు 2 డీఎస్పీలు, 9 మంది ట్రైనీ ఐపీఎస్‌లు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్‌సిబ్బంది, ఏస్ఎస్‌బీ, కర్నాటక, తమిళనాడు పోలీస్‌బలగాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, మాజీ సైనికులు సుమారు 2,000 మందిని వినియోగిస్తున్నామన్నారు. సమావేశంలో డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐలు వలీబాషు, యువరాజు, సద్గురుడు పాల్గొన్నారు.

వైద్యరంగంలో కీలకమైనది నర్సింగ్



నర్సింగ్ సూపరింటెండెంట్లను సన్మానిస్తున్న సిబ్బంది

మదనపల్లె : వైద్యరంగంలో నర్సింగ్ ఉన్నతమైన సేవా ప్రక్రియ అని నర్సింగ్ సూపరింటెండెంట్‌లు నాగశ్రీ, మంజు, హేమలతలు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రోగి ఆస్పత్రికి వచ్చిన దగ్గర నుంచి కోలుకుని ఇంటికి వెళ్లే వరకు వెన్నంటి ఉండి సేవలు చేసే వారు నర్సులేనన్నారు. కరోనా సమయంలో వైద్యులతో పాటు నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. మందులు, చికిత్సతో పాటు రోగి ఒక వ్యాధి నుంచి కోలుకునేందుకు సరైన సంరక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని, 24 గంటలు రోగి సంరక్షణలో నిమగ్నమైన వైద్యుల కంటే నర్సులదే పెద్ద బాధ్యతని, వారి సేవలను పురస్కరించుకుని, వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని ఫ్లోరెన్స్ నైటింగేల్ తీసుకొచ్చినట్లు తెలిపారు.

లక్ష్మి నరసింహస్వామి బ్రహోత్సవాలు ప్రారంభం

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం సీటీఎంలో ఆదివారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహోత్సవాలు అంకుర్పారణ చేశారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అంకుర్పారణ సందర్భంగా ఉభయదారులు, అర్చకులు కంకణ ధారణ చేశారు. సోమవారం ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రతి రోజు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

రెడ్డెమ్మకొండపై భక్తుల రద్దీ

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం అశేష భక్తజనసందోహంతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంతనాన్ని ప్రసాదించే చల్లని తల్లిగా ప్రసిద్ధిపొందిన అమ్మవారి ఆలయానికి వేకువజాము నుంచే భక్తుల సందడి మొదలైంది. ఆలయకిందిభాగంలోని దిగువ తొట్లివారిపల్లెలో పంపిణీ చేసే ఆకు పసరును సేవించిన మహిళలు అమ్మవారి కోనేట్లో పవిత్ర స్నానమాచరించిచారు. తడిబట్టలతోనే అమ్మవారి ఎదుట సంతాన కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బంగారు, వెండి, చీరెసారెలతో మొక్కుబడులు చెల్లించుకున్నారు. పలువురు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మెట్లకు పసుపు కుంకుమలు, కర్పూర హారతులతో పూజలు నిర్వహించిన పలువురు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



సంతానం కోసం అమ్మవారి ఎదుట వరపడిన మహిళలు

ప్రగతికి చిహ్నం



మదనపల్లె-తిరుపతి ఫోర్‌లేన్ పనులు



పోతబోలు జగనన్న లేఅవుట్



జిల్లా ఆస్పత్రిలో బాలల ముందస్తు చికిత్సా కేంద్రం



వెంకప్పకోట సచివాలయం



మదనపల్లె మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు